పత్రికాప్రకటన కాకినాడ ఆగష్టు 29, 2019.

రాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధంను దశల వారీగా అరికట్టడానికి చర్యలు చేపట్టిందని డిప్యూటీ సి.ఎం, ఎక్సైజ్ మరియు వాణిజ్య పన్నుల శాఖామాత్యులు కె.నారాయణస్వామి తెలిపారు. గురువారం నాడు అమరావతి నుండి ఎపిఎస్‌బిసిఎల్ అవుట్ లెట్‌లపై జాయింట్ కలక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ జాయింట్ కలక్టర్లు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ సమన్వయంతో పనిచేయాలని, మద్యపాన నిషేదం ఖచ్చితంగా విజయవంతం కాగలదన్నారు. దేశంలో మన రాష్ట్రం మద్యపాన నిషేదంలో మొదటి స్థానంలో నిలవాలని అందుకు సంబంధిత అధికారులు చిత్త శుద్ధితో పూర్తి సహాకారం ఇవ్వాలని అప్పుడు మంచి ఫలితాలు సాధించగలమని మంత్రి తెలిపారు. రేట్లు నిర్ణయించడం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పూర్తిగా పాటించాలన్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుండి మొదటి దఫా, అక్టోబరు 1వ తేదీ నుండి రెండో దఫా ప్రభుత్వం అవుట్ లెట్ లు ప్రారంభిస్తుందని మంత్రి నారాయణ స్వామి తెలిపారు. ప్రారంభించే షాపులకు అవసరమైన సిబ్బందిని ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసిన వారిని ఎంపిక చేయాలని అప్పటి వరకు కానిస్టేబుళ్లను వినియోగించుకొని నిర్వహించాలని తెలిపారు. రవాణా కొరకు వాహనాల ఏర్పాటుకు టెండర్లు పిలిచి ఖరారు చేయాలన్నారు. అదే విధంగా అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 540 షాపులు ఉండేవని వాటిలో 20శాతం షాపులు తగ్గించగా 432 షాపులు రాగా వాటిని రెండు విడతలుగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. సెప్టెంబరు 1వ తేదీ నుండి 43 షాపులు ప్రారంభించి నిర్వహించడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రెండవ విడత 291 షాపులు ఏర్పాటు చేయనున్నట్లు జాయింట్ కలక్టరు తెలిపారు. ఈ షాపుల నిర్వహణకు కానిస్టేబులు ఒకరు, ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు చొప్పున బయటి వారిని నియమిస్తామని జెసి చెప్పారు. షాపుల వద్ద త్రాగడానికి వీలులేకుండ కొని తీసుకొని వెళ్లె విధంగా షాపుల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని జెసి తెలిపారు. షాపుల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, రవాణా సౌకర్యంకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్, బి.అరుణ్‌రావ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, రాజమహేంద్రవరం కె.ప్రభుకుమార్, అమలాపురం, కాకినాడ చెంబుప్రసాద్, డివిజనల్ మేనేజర్లు, సామర్లకోట, రాజమహేంద్రవరం నాగేశ్వరరావు, లక్ష్మీకాంతం సి.ఐ.లు. ఎస్.ఐ.లు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)